'పల్లా'పై విమర్శలు తగవు

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి

బచ్చన్నపేట, మార్చి 14 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై మండల కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలు అర్థర హితమని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ నేతలు రైతుల కోసం సాగునీళ్లందించాలని, ఎమ్మెల్యే పల్లా ఎలా తెస్తారని, అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఓడిన బాధతో అధికారిక కార్యక్రమాలు జరగనివ్వకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే పాల్గొనాలని, ఓడిన వారు కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జనగామ నియోజకవర్గంలోని ప్రతి చెరువు గోదావరి జలాలతో నింపామన్నారు. ఒక్క మడి కూడా ఎండిపోకుండా సాగునీరు, కరెంటు ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారని, దీంతో లబ్ధిదారుల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించాలని, అభివృద్ధికి సహకరించాలని ఉపేందర్‌రెడ్డి సూచించారు. సమావేశంలో నాయకులు జావీద్, సిద్ధులు, వేణుగోపాల్, అనిల్‌రెడ్డి, వినోద్, నరేందర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చిన పల్లా

కేశిరెడ్డిపల్లి హమాలీల సంఘం రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

హమాలీ సంఘం రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న ఎంపీటీసీ వేణుగోపాల్

బచ్చన్నపేట, మార్చి 14 : ఎన్నికల సందర్భంగా మండలంలోని కేశిరెడ్డిపల్లి హమాలీలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నెరవేర్చారు. సొంత ఖర్చులతో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించి అందుకు సంబంధించిన పత్రాలను వారికి అందజేసినట్లు ఎంపీటీసీ వేణుగోపాల్ వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమ సంఘం రిజిస్ట్రేషన్ కోసం సహకరించాలని హమాలీలు పల్లాను కోరగా స్పందించిన ఆయన దానిని పూర్తిచేశారన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పల్లా ముందుకు సాగుతున్నారని, ఇప్పటికే తన దవాఖానలో నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు అంబదాసు, నాయకులు రిక్రల రాజు, యాకంరెడ్డి, భాస్కర్ గౌడ్, తిరుపతి, సందీప్, సంతోష్‌కుమార్, రమేశ్, నరేశ్, గాలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

మాణిక్యపురంలో ఎండిన పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

లింగాలఘనపురం, మార్చి 14 : మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న డిమాండ్ చేశారు. మండలంలోని కళ్లెం, మాణిక్యపురం, మందోనిగూడెంలో ఎండిపోయిన వరి పంటలను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. అనంతరం సాయన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో చెరువులు, కుంటలు నింపడం తో బోరుబావుల్లో నీరు సమృద్ధిగా ఉండేదని, దీంతో రైతులు రెండు పంటలు పండించేవారన్నారు. మార్చి రెండో వారంలోనే వరి పంటలు ఎండిపోవడంతో రైతులకు అప్పులే మిగలనున్నాయని, ప్రభుత్వం స్పందించి ఎకరాకు రూ.40 వేలు అందించాలని కోరారు. రైతులకు పంట నష్టం అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని సాయన్న హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు నకిర్త బీరుమల్లయ్య, నర్సయ్య, మాదరబోయిన రాం చంద్రు, సిద్దిరాములు, నర్సయ్య, నరేశ్, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చిల్పూరు ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

చిల్పూరు, మార్చి 14 : బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్‌గా చిన్నపెండ్యాలకు చెందిన మామిడాల యాదవరెడ్డితో పాటు సభ్యులుగా పెద్ది నారాయణ, పుల్యాల నారాయణరెడ్డి, జక్కుల రాజశేఖర్, కే మధు, గాజుల రజిని, బీ బాలరాజు, పీ కిరణ్‌రెడ్డి, మేకల మల్లేశం, దుబ్బ ఎల్లయ్య, ఏ సత్యనారాయణ, వికాస్‌రెడ్డి, గణేశ్, ఎస్ మోహన్‌లు ప్రమాణ స్వీకారం చేసినట్లు ఈవో లక్ష్మీప్రసన్న తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, CHOUTAPALLY GOUTHAMI, D/o. CHOUTAPALLY RAJENDER (Old Name), R/o. 16-8-268, Abhanikunta, Warangal Dist., T.S., I have changed my name as PITTA SUDHA, W/o. PITTA SATHISH (New name). NTW-00

CHANGE OF NAME
I, SHANIGARAM NARSIMHA SWAMY (New Name), previously called SENIGARAM NARSIMHASWAMY (Old Name), R/o. H.No. 4-4-92/1, Kumarpally, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly declare. NTW-00

VEHICLES FOR SALE

TS06UB 6128 MARUTI RITZ Diesel-P Galif Mazam Mohammad 2016, AP25AD 3601 JOHN DEERE 5310 HARVESTER Chiranjeevi Reddy Yella 2010, Auction Date: 16-03-2024, Venue: Shriram Auto Mall India Ltd., Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 4-316, 4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell: 9704123166, 9989766426. NTW-14028

VEHICLES FOR SALE
TS24T 7904 APE Xtra LDX BS6 Diesel Venkateshwarlu Bejjala 2020, TS24T 7352 APE Xtra LDX BS6 Diesel Baggi Raju 2020, TS24H 8819 SONALIKA DI 745 Ramdhan Mudu 2023, Auction Date: 16-03-2024, Venue: Shriram AutoMall India Ltd. Punnel Cross Road, Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 15-1-237, 2nd Floor, Opp: L.B. College, Mulugu Road. Cell: 9849981545, 9966196881. NTW-14028

CHANGE OF NAME
I, KUNDARAPU SARALADEVI (New Name), previously called ELUKURTHI SARALA DEVI (Old Name), R/o. H.No. 31-3-759, Parimala Colony, Waddepally, Hanamkonda, Hanumakonda Dist.-506370, T.S., India. solemnly declare.

HMDA & RERA PLOTS
3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

బీఆర్ఎస్ సర్కారు హయాంలోనే

రూ.35కోట్ల నిధులు

- జనగామ మున్సిపాలిటీకి రూ. 25 కోట్లు, చేర్యాలకు రూ. 10 కోట్లు
- గతేడాది అక్టోబర్ 8న నిధుల విడుదల
- 'నమస్తే తెలంగాణ'తో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి




GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Municipal Administration & Urban Development Department-Sanction for an amount of Rs. 25.00 crore to Jangaon Municipality and Rs.10.00 crores to Cheriyal Municipality from TUFIDC for taking up developmental works– Permission-Accorded-Orders-Issued.
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (UBS) DEPARTMENT
G.O.Rt.No. 824 Dated: 08.10.2023
Read the following:
1. G.O.Ms. No. 51, MA&UD (UBS) Dept., Dated: 13.3.2018.
2. Dr. Palla Rajeshwar Reddy, MLC (Warangal-Khammam-Nalgonda) Graduates Constituency letter dated:25.9.2023 addressed to Hon'ble M(MA&UD).
3. From O.S.D. to M (MA&UD), Note No.97/OSD to M(MA&UD,IT&C, I&C)/2023, Dated:07.10.2023.
ORDER:-
In the circumstances reported in the reference 3rd read above and after careful examination, Government hereby accords permission to TUFIDC to sanction loan of Rs. 25.00 crore to Jangaon Municipality and Rs.10.00 crores to Cheriyal Municipality for taking up developmental works, as per terms and conditions fixed by TUFIDC with necessary approvals and duly following all laid down procedure.
Collector, Jangaon District and the Collector, Siddipet District shall submit proposals to TUFIDC and payments shall be released against the bills produced.
Chairman & Managing Director, TUFIDC, Hyderabad shall take accordingly in the matter.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
ARVIND KUMAR
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

రూ.35కోట్ల నిధులు విడుదల చేస్తూ అప్పటి కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోనంబర్ 824 కాపీ

జనగామ, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డంటూ ముద్దాడడంలో కాంగ్రెస్ నేతలు ముందుంటారని, అందులో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఒకడుగు ముందుకు వేశారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం సాయంత్రం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి టీయూఎఫ్ఐడీసీ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) కింద రూ.35కోట్ల నిధులు విడుదల చేయించానని, అందులో జనగామ మున్సిపాలిటీకి రూ.25కోట్లు, చేర్యాలకు రూ.10కోట్లు కేటాయిస్తూ 2023 అక్టోబర్ 8న అప్పటి తెలంగాణ ప్రభుత్వం జీవో ఆర్‌టీ నంబర్. 824 విడుదల చేసిందన్నారు. ఆ నిధులను తానే కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెప్పించినట్టు ఊదరగొట్టి కనీసం ప్రొటోకాల్ పాటించకుండా, ఎమ్మెల్యేగా ఓడిపోయాననే సోయి లేకుండా శంకుస్థాపనలు చేస్తూ కొబ్బరికాయ కొట్టడం సిగ్గుచేటని పల్లా ఎద్దేవా చేశారు. నాటి ఎమ్మెల్సీ పదవి నుంచి నేటి వరకు జనగామ నియోజకవర్గం అభివృద్ధినే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్నానని, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే చేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పనిచేయాలన్నది తన ఉద్దేశమని చెప్పారు. అప్పటి జీవోను ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు చెప్పుకుంటున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాటలు విని నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని పల్లా పేర్కొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

చివరి రోజు 73 మంది విద్యార్థుల గైర్హాజరు

జనగామ చౌరస్తా, మార్చి 14 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. చివరి రోజైన గురువారం జిల్లాలోని 18ప రీక్షా కేంద్రాల్లో సెకండియర్ కెమిస్ట్రీ పేపర్ 2, కామర్స్ పేపర్ 2 పరీక్షలు నిర్వహించారు. జనరల్ విభాగంలో 3,205మందికి 3,148 మంది , ఒకేషనల్‌లో 458 మందికి 442 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, మొత్తంగా 73 మంది గైర్హాజరయ్యారు. నర్మెట ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తేజస్వీ, ప్రెస్టన్, ఏబీవీ ఏ అండ్ బీ కేంద్రాలను డీఈసీ మెంబర్లు పరిశీలించారు. పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, జనగామ ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్ కుమార్, డీసీపీ సీతారాం, జిల్లా అధికారులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 14 : హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా అందించే ఉచిత శిక్షణకు జిల్లాలోని బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో 2నెలలపాటు శిక్షణ, అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్‌మెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. 26ఏళ్లలోపు వయస్సుగల అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని, 31న ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-2407118 నంబర్లలో సంప్రదించాలని ప్రసాద్ సూచించారు.

డిగ్రీలో ప్రవేశానికి అధ్యాపకుల ప్రచారం

జనగామ చౌరస్తా, మార్చి 14 : ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలో చేరడానికి అన్ని వసతులు కలిగిన స్థానిక ప్రభుత్వ ఏబీవీ కళాశాలలో చేరాలని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ కేంద్రంలోని అన్ని ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు ప్రచార కరపత్రాలను పంపిణీ చేసి, దోస్త్ ఆన్‌లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొండా సురేఖ

బ్రహ్మోత్సవాలకు రండి

మంత్రి సురేఖను ఆహ్వానించిన చిల్పూరు ఆలయ ఈవో

చిల్పూరు, మార్చి 14 : ఈ నెల 16నుంచి 24వరకు నిర్వహించనున్న చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ఆలయ ఈవో బాగం లక్ష్మీప్రసన్న ఆహ్వానించారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రిని కలుసుకున్న ఈవో స్వామివారి వస్త్రం, అమ్మ వారి చీరె, ప్రసాదంతోపాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను మంత్రి సురేఖ ఆవిష్కరించారు. ఈవో వెంట ఆలయ ప్రధానార్చకుడు రంగాచార్యులు, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సముద్రాల కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేశ్, రాజశేఖర్ ఉన్నారు.

'నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి'

జనగామ చౌరస్తా, మార్చి 14 : నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి గురువారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు ఫిర్యాదు చేశారు. లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారులో ఉన్న శిఖం భూమిలో రూ.40లక్షల ప్రభుత్వ నిధులతో రోడ్డు వేశారని, దీనికి బాధ్యులైన అధికారులపై విచారణ జరపాలని కోరారు. కాగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు రాజారెడ్డి పేర్కొన్నారు.

జీపీ రికార్డులు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్

రఘునాథపల్లి, మార్చి 14 : మండల కేంద్రమైన రఘునాథపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను గురువారం అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ పరిశీలించారు. జీపీలో నిధుల దుర్వినియోగం జరిగిందని గ్రామస్తులు గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 2019-2024కు సంబంధించిన పలు రికార్డులను, నీటి పన్ను, ఇంటి పన్ను, నిర్మాణ పనుల అనుమతికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు అవకతవకలను గుర్తించామని, పూర్తి స్థాయిలో మరోసారి రికార్డుల ను పరిశీలించి బాధ్యులపై శాఖా పరమైన చ ర్యలు తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట డీపీవో రంగాచారి, ఈ వో అనిల్‌కుమార్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ బలరాం, కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

ఎన్‌సీసీ అధికారులతో ఎంపికైన విద్యార్థులు

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 14 : మండలంలోని చాగల్లు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎన్‌సీసీకి ఎంపికైనట్లు మాజీ అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి, మ్యాథ్స్ టీచర్ కొల్లూరు ప్రకాశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 9 తరగతులకు చెందిన 50మంది విద్యార్థులకు శారీరక, రాత పరీక్షలు నిర్వహించి వారిలో 15మంది బాలురు, 10మంది బాలికలను ఎంపిక చేశారన్నారు. గత ఏడాది కూడా పాఠశాల నుంచి 25మంది ఎంపికయ్యారని, వారు శిక్షణ పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి రుద్రారపు ప్రశాంతి, పాఠశాల హెచ్ఎం జీ కొమురయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఎన్‌సీసీ ఉండడం విద్యార్థుల అదృష్టమన్నారు. దీనిలో చేరిన వారికి విద్యా, ఉపాధి రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఆర్మీ అధికారులు చౌరాసియా, పీ షబ్బీర్‌తో పాటు అంజిరెడ్డి, రాజేంద్రప్రసాద్, పరమేశ్వరి, సుదర్శన్, దేవేందర్‌కౌర్, సాయికుమార్, రమేశ్, కరంచంద్, వెంకటేశ్ తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

రాజవరంలో ఇసుక డంప్‌ల సీజ్

ఇసుక డంప్‌ను సీజ్ చేస్తున్న ఆర్ఐ శ్రీనివాస్

చిల్పూరు, మార్చి 14 : మండలంలోని రాజవరంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. గ్రామంలో అక్రమ డంప్‌లను ఏర్పాటు చేసి అర్ధరాత్రి వివిధ ప్రాంతాలకు ఇసుకను రవాణా చేస్తున్నారన్న సమాచారం అందింది. ఈ మేరకు తహసీల్దార్ సరస్వతి ఆదేశాలతో తన సిబ్బందితో కలిసి ఆర్ఐ గురువారం గ్రామంలో సోదాలు చేసి డంప్‌లను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

వార్షికోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బచ్చన్నపేట, మార్చి 14 : మండలంలోని రామచంద్రాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్యాంమోహన్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆముదాల హరీశ్‌రెడ్డి తన తాత జ్ఞాపకార్థం రూ. 4500 విలువ గల బహుమతులు ప్రదానం చేశారు. పూర్వ విద్యార్థులు భోజనం అందించారు. అనంతరం గ్రామం నుంచి ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించబోమని తీర్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం కొక్కు ప్రభాకర్, ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి, గ్రామస్తులు భూపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, మురళి, రాములు, దానయ్య, శ్రీకాంత్, బాలరాజు, జాను, మధు, సతీశ్, అంజిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు కీలకం

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- మూడు నియోజకవర్గాల అధికారులతో సమావేశం

సెక్టోరియల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 14 : పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి ఫలితాలు ప్రకటించే వరకు సెక్టోరియల్ అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనే జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ విభాగాల సెక్టోరియల్ అధికారులకు అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్, డీసీపీ సీతారాంతో కలిసి కలెక్టర్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, వసతులు కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా గుర్తించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం బాక్సులు తరలించే సమయంలో ఆర్మ్డ్ ఫోర్స్, పోలీసు బలగాల సహకారం, మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పాటించాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను అరికట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జిల్లా సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ అమర్చాలి

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ట్రాక్టర్లకు జీపీఎస్‌ను అమర్చాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన ఇసుక మంజూరు కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దేవరుప్పుల మండలం రంబోజిగూడెం వద్ద చేపట్టిన రిజర్వాయర్‌కు ఇసుక కేటాయింపునకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు చేసి, జరిమానాలు విధించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, మైన్స్ ఏడీ జగన్మోహన్‌రెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

'ధరణి' పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లాలో 'ధరణి' పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ డివిజన్‌లో 3173 దరఖాస్తులకు 2384, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1184 దరఖాస్తులకు 1059 పరిశీలించామని, మిగిలిన 914 కూడా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నివేదికలు సమర్పించాలన్నారు. కోర్టు కేసులను కూడా పరిగణలోకి తీసుకొని తహసీల్దార్ ద్వారా అందిన నివేదికను ఆర్డీవోలు పరిశీలించి తుది నివేదిక కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, తహసీల్దార్లు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నాయకులు

డాక్టర్ సాబ్‌కు ఎర్రబెల్లి నివాళి

దేవరుప్పుల, మార్చి 14 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యుడు డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు చిత్రపటాన్ని గురువారం ఏర్పాటు చేయగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులర్పించారు. అంతకు ముందు అంబులెన్స్‌లో సుధాకర్‌రావు పార్థివదేహం దేవరుప్పులకు చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కండువాలు కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ సాబ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, నాయకులు బస్వ మల్లేశ్, మొల్గూరి రమేశ్ పాల్గొన్నారు.

పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకుల